అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం 18 ఫిబ్రవరి 2023

1.2 కేజీల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు సారంగాపూర్ ఎక్స్ రోడ్ వద్ద జరిపిన తనిఖీలలో షైక్ అమీర్ అనే వ్యక్తి 1.2 కేజీల గంజాయి తరలిస్తుండగా ఆటోతో సహా పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.మల్లారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై లు మల్లేష్, సింధూ సిబ్బంది షబ్బీర్, ప్రభాకర్, సంగయ్య, సాయి శాం, రవి, మోహన్ సింగ్ పాల్గొన్నారు.



నిందితుడిని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని సర్వే చేయాలి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో గతంలో ఇండ్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం మూడెకరాల భూమిని కొనుగోలు చేసిందని, ఆ భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేయాలని సర్పంచ్ వెల్మల సునీత నరసయ్య తహసీల్దార్ రామ్ చందర్‌ను కోరారు. ఇటీవల ఈ గ్రామాన్ని సందర్శించిన బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ ఈ భూమిని యుద్ధ ప్రాతిపదికన సర్వే జరిపించి ఇల్లు లేని నిరుపేదలకు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్టు ఆమె పేర్కొంది. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆ భూమిని సర్వే చేసి నిరుపేదలకు కేటాయించాలని ఆమె కోరారు.

లైట్‌లు కొట్టుడు.. లారీలను ఆపుడు

- చెక్‌పోస్టు వద్ద ప్రమాదకరంగా మారుతున్న లారీల తనిఖీ
- ఇటీవల లారీని ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-భిక్కనూర్

లారీలలో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన ఆర్టీవో చెక్‌పోస్ట్.. ప్రమాదాలకు, అక్రమ వసూళ్లకు అడ్డాగా మారుతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో లారీల డ్రైవర్‌లకు టార్చ్‌లైట్ కొడుతూ వాహనాలను నిలిపివేయించే సమయంలో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల చెక్ పోస్టు వద్ద ముందు వెళ్తున్న లారీ సడెన్ బ్రేక్ వేయడంతో వెనుకవైపు నుంచి బైక్‌పై వస్తున్న వ్యక్తి లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గతంలో సైతం లారీని తనిఖీ చేసేందుకు అక్కడ ఏర్పాటు చేసుకున్న సిబ్బంది వెంటపడి తీసుకొచ్చే క్రమంలో ఒకరు మృతిచెందారు. ఇంత చేసి అక్రమ రవాణాలను ఏమైనా అడ్డుకున్నారంటే.. అలాంటిదేమీ లేదని లారీ లను ఆపి డబ్బులు వసూలు చేసి పంపిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

కామారెడ్డి జిల్లాలో భిక్కనూర్ మండలం పొందుర్తి గ్రామం వద్ద 44వ జాతీయ రహదారి పక్కన ఆర్టీవో చెక్‌పోస్ట్ ఉంది. నిబంధనను పాటించని వాహనాల యజమానుల నుండి పన్నులు వసూలు చేసి రవాణా శాఖ ఖజానా నింపాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా తమ జేబులు నింపుకోవడమే ధ్యేయంగా పెట్టుకుని అడ్డు అదుపు లేకుండా అవినీతికి పాల్పడుతున్నట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చెక్‌పోస్టు వద్ద లారీలను ఆపిన తర్వాత ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి ముడుపులు అప్పగించి తిరిగి వెళ్లిపోతుంటారని భోగట్ట. లారీలో ఏం తరలిస్తున్నారు..? సంబంధిత పత్రాలు, లోడు, పన్ను చెల్లింపుల పత్రాలు కనీసం తనిఖీ కూడా నిర్వహించబోరని.. డబ్బులు ఇస్తే పంపిస్తారని పలువురు డ్రైవర్‌లు ఆరోపిస్తున్నారు.

బ్రోకర్ల ద్వారా వసూల్ దందా..

ఆర్టీవో చెక్‌పోస్టు వద్ద లారీలను ఆపేందుకు ప్రత్యేకంగా ప్రయివేటు వ్యక్తులను ఏర్పాటు చేశారు. ఇరు వైపులా నిలబడి.. వచ్చేపోయే లారీలను ఆపి చెక్‌పోస్టు వద్దకు తరలిస్తుంటారు. కార్యాలయం వద్ద లారీ డ్రైవర్లు ఇచ్చిన డబ్బులను అధికారులు చేతితో ముట్టుకోరు. కార్యాలయం బయట ఉన్న బ్రోకర్లు ఒక్కో లారీ నుండి డబ్బులు వసూలు చేసి డ్రైవర్ వెళ్లిపోయిన తర్వాత అధికారికి అందజేస్తారని సమాచారం. పత్రాలు ఉంటే ఒక ధర, పత్రాలు లేకుంటే మరో ధర నిర్ణయించి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

టార్చ్‌లైట్ వేస్తూ.. ప్రమాదాలకు కారణమవుతూ..

ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద బ్రోకర్లు ఉదయం సమయంలో కర్రలు పట్టుకొని విజిల్ వేస్తూ లారీలను ఆపుతుండగా.. రాత్రి సమయంలో టార్చ్‌లైట్ లారీ డ్రైవర్‌కు కండ్లకు కొడుతూ ప్రమాదకరంగా లారీలను ఆపాలని సూచన చేస్తున్నారు. లారీ పక్కకు ఆపగానే శరమాములుగా డబ్బులు ముట్టగానే పంపిస్తుంటారు. ఎప్పుడో ఒకసారి తనిఖీ చేస్తారే కానీ, వసూళ్లు మాత్రం ఆగడం లేదని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.

కాగా కండ్లకు టార్చ్‌లైట్ కొడుతుండటంతో డ్రైవర్‌లకు ఏమీ కనపడక సడెన్ బ్రేక్ వేస్తుండటంతో వెనుక నుంచి వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ఈ నెల 3వ తేదీనా భిక్కనూర్ మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన లింగారెడ్డి(45) బైక్‌పై కామారెడ్డి వెళ్తుండగా.. ముందుగా వెళ్తున్న లారీ డ్రైవర్‌కు టార్చ్‌లైట్ కొట్టడంతో సడెన్ బ్రేక్ వేయడంతో లింగారెడ్డి లారీని ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు.

ఏసీబీ దాడులు జరిగిన తీరు మారలే

ఆర్టిఓ చెక్‌పోస్ట్ వద్ద గతంలో ఏసీబీ దాడులు జరిగిన సంఘటనలు ఉన్నాయి. వేల రూపాయలు స్వాధీనం చేసుకొని, అధికారిపై చర్యలు కూడా తీసుకున్నారు. అయినా చెక్‌పోస్ట్ వద్ద వసూళ్లదందా ఆగలేదు. డబ్బులు లేవని చెప్పిన కొందరు లారీ డ్రైవర్ల వద్ద నుండి లారీలోని సరుకులు కూడా తీసుకున్న ఘటనలు కోకొల్లలు. ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద రోజురోజుకు పెరుగుతున్న వసూల్ రాజాల దందాలు, ప్రమాదాలకు కారణమవుతున్న బ్రోకర్లపై, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్లు, భిక్కనూర్ మండల ప్రజలు కోరుతున్నారు.



టార్చ్‌లైట్‌లు కొడుతూ లారీలు ఆపుతులున్న ప్రయివేటు వ్యక్తులు



చెక్‌పోస్టు ఇరువైపులా నిలిచిన లారీలు



విద్యుత్‌దీపాలతో నీలకంఠేశ్వర ఆలయం

నీలకంఠేశ్వర ఆలయం ముస్తాబు

- లక్ష మందికి దర్శన ఏర్పాట్లు : ఈవో వేణు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

శివరాత్రి పురస్కరించుకొని నగరంలోని నీలకంఠేశ్వర ఆలయం ముస్తాబు అయింది. లక్ష మంది దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్టు ఈవో వేణు తెలిపారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి దర్శనం అయ్యే విధంగా క్యూలైన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎండ తగలకుండా షామియాను, తడకలను ఏర్పాటు చేసి, నీడలో ఉండే విధంగా వచ్చిన దర్శనం చేసుకుని వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. తాగునీరు, బట్టర్ మిల్క్, పండ్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. గతేడాది సుమారు 50 వేల మంది సందర్శకులు వచ్చి దర్శనం చేసుకున్నారని, ఈ సంవత్సరం లక్ష మంది వచ్చిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. వికలాంగులకు, గర్భిణులకు, వృద్ధులకు ప్రత్యేక శీఘ్ర దర్శనానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

శనగ కొనుగోలు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో శనగ కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. రైతులకు రైతు బీమా, రైతుబంధు సబ్సిడీ ద్వారా విత్తనాలు అందించడమే కాకుండా పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. క్వింటాలు శనగ ధర రూ.5335 ప్రభుత్వం ప్రకటించినట్టు తెలిపారు. రైతులు ఆధార్‌కార్డ్, పట్టాపాస్ పుస్తకం, బ్యాంక్ ఖాతా జిరాక్సులు వెంట తీసుకొని రావాలని, తేమ శాతం 14కు మించరాదని అన్నారు. అనంతరం ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులను రాజు చేయడమే కేసీఆర్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ సంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఖండిరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

పన్నులు కట్టకుంటే ఫైన్

- వాహనాల తనిఖీలు ముమ్మరం చేశాం : జిల్లా రవాణాశాఖ అధికారి వాణి

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్



వాహనాల పన్నులు సకాలంలో కట్టకుంటే 200 శాతం నుంచి 300 శాతం ఫైన్ పడుతుందని జిల్లా రవాణాశాఖ అధికారి వాణి తెలిపారు. కావున వాహనదారులందరూ తమ వాహనాల పన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. వాహనాల తనిఖీ చేపట్టినట్టు శుక్రవారం తెలిపారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న 4725 వాహనాలు ఉన్నాయని, గురువారం చేపట్టిన తనిఖీల్లో 46 వాహనాలను తనిఖీ చేసి, అక్కడికక్కడే సీజ్ చేసినట్టు తెలిపారు. పన్ను చెల్లించని వాహనాల యజమానులు స్వచ్ఛందంగా వచ్చి త్రైమాసిక పన్నులు చెల్లించిన ఎడల ఇప్పటి వరకే విధించిన జరిమానా (పెనాల్టీ)లో 50 శాతం రాయితీ ఇస్తున్నారు. కావున ప్రభుత్వం వారు కల్పించిన ఇట్టి అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా వాహన తనిఖీ కార్యక్రమంలో పట్టుబడితే మాత్రం 200 శాతం జరిమానా (పెనాల్టీ), కట్టాల్సిన టాక్స్ కలిపి మొత్తం 300 శాతం కట్టవలసి ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు ముందుగానే దగ్గర్లో ఉన్న మీ సేవ, ఆన్‌లైన్‌లో తమ వాహన త్రైమాసిక పన్ను చెల్లించి భారీ జరిమానా నుంచి మినహాయింపు పొందాలని సూచించారు. కామారెడ్డి జిల్లా అంతటా వివిధ మండలాల వారీగా వాహన యజమానులతో వాహనాల పన్నులు చెల్లించే విషయంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా క్వార్టర్లీ టాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది. కావున త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాల యజమానులు తక్షణమే పన్నులు చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ వాణి విజ్ఞప్తి చేశారు.

మద్దికుంటలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలం లోని మద్దికుంటలో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం అఖండ దీపారాధనతో ప్రారంభమైయ్యాయి. సాయంత్రం స్వామివారి ఊరేగింపు గ్రామంలో ప్రధాన వీధుల గూడా దాదాపు 300 మంది మహిళలు మంగళ హారతులతో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి, సర్పంచ్ బొమ్మిడి రామ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహం ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

శివరాత్రి ఉత్సవాలను పరిశీలించిన: డి.ఎస్.పి వి. సురేష్

మద్దికుంటలో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవ ఏర్పాట్లను కామారెడ్డి కామారెడ్డి డి.ఎస్.పి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని, భక్తులు ఆలయ కమిటీకి, పోలీసులకు సహకరించి ఉత్సవాలను శాంతియుతంగా జరిగేలా సహకరించాలని సూచించారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై అనిల్, ఆలయ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర్ స్వామి, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

మోడీ ఊచకోతపై ప్రశ్నిస్తే దాడులా?

- సుప్రీం తీర్పును ప్రశ్నిస్తున్న ఆర్ఎస్ఎస్ పత్రికలను నిషేధించాలి
- కొండగట్టులో వెయ్యి ఎకరాల కబ్జా కోసమే దత్తత ప్లాన్
- దళిత బంధు కాదు, దౌర్జన్య కమీషన్ల బంధు
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.అర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-నిజాంసాగర్

రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర అధికారాలు కలిగిన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై విమర్శలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ పత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకొని పాంచజన్య పత్రికను రద్దు చేయాలని డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. అనుకూల తీర్పులు వస్తే ఒక రకంగా, వ్యతిరేక తీర్పులు వస్తే మరోరకంగా ప్రవర్తిస్తున్న ఆర్ఎస్ఎస్ పై చర్యలు తీసుకోవాలని, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన ఆ పత్రిక యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోపక్క గుజరాత్ రాష్ట్రంలో 2002లో మారణకాండకు కారణమైన మోడీపై వాస్తవాలను చెబుతూ డాక్యుమెంటరీ తీస్తే, బీబీసీ మీడియాపై ఐటీ దాడులు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాధికార యాత్ర 182వ రోజు శుక్రవారం కామారెడ్డి జిల్లాలోకి ప్రవేశించింది. నిజాంసాగర్ మండలంలోని నిజాంసాగర్, గోర్గల్, మాగి, వడ్డేపల్లి, జక్కాపూర్, మల్లూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా డా.అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కొండగట్టుకు రూ. 500 కోట్లు ప్రకటించగానే బీఆర్ఎస్ ఎంపి జోగినపల్లి సంతోష్ వెయ్యి ఎకరాలు దత్తత తీసుకోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. గత తొమ్మిదేళ్లుగా కొండగట్టు గుర్తుకు రాలేదా అని, కేవలం యాదాద్రి వల్లే కొండ గట్టు భూములు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ చేసి కోట్లు సంపాదించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.

దళిత బంధు పథకం కేవలం కమీషన్లు, షోరూంలకు లాభాలు ఇవ్వడం కోసమే పెట్టారని విమర్శించారు. జుక్కల్‌లో దళిత బంధు ట్రాక్టర్లు కేవలం మహీంద్రా కంపెనీలో మాత్రమే తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని, మహీంద్రా షోరూం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిదని గుర్తుచేశారు. 5 వేల చొప్పున యాదవులకు గొర్రెల పంపిణీ చేసి, దళిత బంధు కింద 10 వేల చొప్పున ఇస్తున్నారని గుర్తుచేశారు. గుడిసెల ముందు హార్వెస్టర్లు, జెసిబిలు పెట్టి, మార్కెట్ చూపకుండా, సర్వీసింగ్ సెంటర్ పెట్టకుండా నైపుణ్య శిక్షణ ఇవ్వకుండా డ్రైవింగ్ రానివారికి వాహనాలు ఇచ్చి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ఎలాంటి సర్వే చేయకుండానే నాగమడుగు ఎత్తిపోతల పథకం ప్రారంభించారని భూమి కోల్పోయిన బాధితులకు మార్కెట్ విలువ 30 లక్షలు ఉంటే కేవలం 13 లక్షలు ఇచ్చి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మాస్టర్ ప్లాన్ పేరుతో కామారెడ్డి, జగిత్యాల ప్రజలను మోసం చేసినట్టే, జుక్కల్ రైతులను కూడా మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో భాగంగా ప్రభుత్వం కేవలం 4 రూపాయలు ఇస్తుందని, అదే ఖైదీలకు జైళ్లలో రోజుకు 12 రూపాయలు ఇస్తుందన్నారు. పిల్లలకు కనీసం గుడ్డు కూడా ఇవ్వడం లేదన్నారు. బీఎస్పీ కార్యకర్తలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు బెదిరిస్తే అంతు చూస్తామని హెచ్చరించారు. దమ్ముంటే పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని సూచించారు. ఈయాత్రలో జిల్లా అధ్యక్షులు బాలరాజ్, జిల్లా ఇంచార్జి గంగారాం, సురేష్ గౌడ్, సాయిలు, నియోజకవర్గ ఇంచార్జీ ప్రజ్ఞ కుమార్, అధ్యక్షులు తుకారాం, మహిళా జిల్లా నాయకురాలు వసంత, రోహిత్ దాస్, మండల అధ్యక్షులు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొని బస్సు కింద పడ్డ బైక్
- చేయి విరిగిందని నాటువైద్యానికి వెళ్లి వస్తుండగా ఘటన
- పండుగ పూట మల్లాపూర్‌లో విషాదం

నవతెలంగాణ-కోటగిరి

చేయి విరిగిందని కట్టుకట్టించుకొని తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కాటేసింది. బైక్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొని ఆర్టీసీ బస్సు కింద పడటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో కోటగిరి-పోతంగల్ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన జబ్బర్(33)కు చేయి విరగడంతో నాటు వైద్యం కోసం వర్ని మండలం తగెల్లిపల్లికి తన మిత్రులు దినేష్(34), సాయిగొండతో కలిసి వెళ్లాడు. వైద్యం చేయించుకొని తిరిగి వస్తున్నారు. కోటగిరి నుంచి పోతంగల్ రోడ్డుపై కరమ్ ఇండస్ట్రీ వద్దకు చేరగా ముందుగా వెళ్తున్న బస్సును ఓవర్‌టేక్ చేస్తుండగా.. అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొని బస్సు కింద పడ్డారు. దీంతో జబ్బర్, దినేష్ అక్కడికక్కడే మృతి చెందారు. సాయిగొండకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108లో బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



ఘటనా స్థలంలో మృతిచెందిన జబ్బర్, దినేశ్

మల్లాపూర్‌లో విషాదం

మద్నూర్ : కోటగిరి మండలంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో డోంగ్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన జబ్బర్, దినేశ్ మృతిచెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. జబ్బర్‌కు ఇద్దరు కూతుర్లు ఉండగా.. భార్య గర్భిణి. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయామని కుటుంబీకుల రోదనలు అక్కడున్న వారిని కలిచివేశాయి. దినేష్‌కు ఇటీవలే భార్యతో విడాకులు అయ్యాయని తెలిపారు.

ప్యాడ్స్‌కూ పైసలియ్యట్లే..

- కేజీబీవీలకు కాస్మోటిక్ బిల్లులకు మంగళం
- యేడాదిగా పైసా ఇవ్వని సర్కారు
- కోవిడ్ నుంచి హెల్త్ కిట్లకు రాంరాం
- ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



కస్తూర్బా గాంధీ బాలికల (కేజీబీవీ) విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్ ఛార్జీలకు మంగళం పాడింది. ప్రతి విద్యార్థినికి నెలకు రూ.100 చొప్పున చెల్లిస్తామన్న సర్కారు.. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పైసా ఇవ్వలేదు. ఫలితంగా ఈ విద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్న బాలికలకు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చివరకు ప్యాడ్స్ కొనేందుకు సైతం డబ్బుల్లేని పరిస్థితి నెలకొంది.

వివరాలు మెయిన్‌లో..

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ పర్యవేక్షకురాలు వినోద

నవతెలంగాణ-ఎడపల్లి

ఆడపిల్లలకు 18 సంవత్సరాల లోపు.. మగ పిల్లలకు 21 సంవత్సరాలలోపు వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ పర్యవేక్షకురాలు వినోద హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత తెలుగు ఆంగ్ల మధ్యమ పాఠశాలలో చైల్డ్, వార్డు ఆధ్వర్యంలో బాల బాలికలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. తెలిసీ తెలియని వయసులో చిన్న పిల్లలకు పెండ్లిళ్లు చేస్తే వారు భవిష్యత్తులో అనేక కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆమె గుర్తు చేశారు. అలాంటి ఇబ్బందులు తమ పిల్లలకు కలగకుండా మేజర్లు అయిన తర్వాతనే పెండ్లిళ్లు చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది బాలల హక్కుల పరిరక్షణ కమిటీ బాపురావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ రాజేశ్వర్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సాయిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

రైతులకు యాసంగి పంటలపై శిక్షణ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికలో యాసంగి పంటలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సంతాయిపేట గ్రామంలో వరి పంటను క్షేత్ర సందర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న హాజరై రైతులకు వరి పంటలో ఆశిస్తున్న మోగి పురుగు, చవుడు, నాచు, జింక్ లోపం, ఇతర చీడ పీడల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. వరి పంటలో రెక్కల పురుగు (మోగి పురుగు) గమనిస్తే ఒక ఎకరానికి 100 ఎంఎల్ హాలో టెట్రానిలిప్రోల్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 400 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ వెంకటరెడ్డి, సంతాయిపేట్ సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధుసమితి జిల్లా సభ్యుడు మహిపాల్‌రెడ్డి, రైతులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, సాయిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, అధికారులు రజిత, లిఖిత్‌రెడ్డి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
శనివారం 18 ఫిబ్రవరి 2023

చలో వర్షకొండ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ముప్కాల్

ఈ నెల 19న తలపెట్టిన ఛలో వర్షకొండ (చత్రపతి సాహు మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ) కార్యక్రమానికి ముప్కాల్, బాల్కొండ, మెండోరా ఉమ్మడి మండలాల నుంచి పెద్ద ఎత్తున బీఎస్పీ నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముప్కాల్ మండల కేంద్రంలో ఛలో వర్షకొండ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. బీఎస్పీ బాల్కొండ నియోజక వర్గ అధ్యక్షులు గుంటి బెనర్జీ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజక వర్గ కోశాధికారి దుమల శేఖర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుంకే విక్రమ్, భీమ్ ఆర్మీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భీమ్ ఆర్మీ డాన్ శీను, మెండోరా మండల బీఎస్పీ ఇంచార్జి మాకురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వెంచిర్యాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మట్ట సందీప్ తో కలిసి జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ ప్రణవ రోగులకు వైద్య సేవలను అందించారు. జడ్పీటీసీ మాట్లాడుతూ కంటిసమస్యలున్నవారు పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఉప సర్పంచ్ రమేష్, పంచాయతీ సెక్రటరీ వనజ, డాక్టర్ ప్రణవ, హెల్త్ సూపర్ వైజర్ భీమన్న, మేరమ్మ, ఆరోగ్య శాఖ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్, రాజేందర్, వార్డ్ సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు..

మహాశివరాత్రికి ముస్తాబైన సిద్దుల గుట్ట

- విద్యుత్‌దీపాలతో అలంకరణ
- నేడు మహా శివరాత్రి

నవతెలంగాణ-ఆర్మూర్

ముక్కోటిని ఆరాధించేందుకు పట్టణంలోని సిద్దులగుట్ట సిద్ధమయింది. నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సిద్దుల గుట్ట విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆర్మూర్ కంఠాభరణంగా భాసిల్లుతున్న నవనాథ సిద్దుల గుట్టతోపాటు పట్టణంలోని పెర్కిట్, మామిడిపల్లి, గోవింద్‌పేట్, చేపూర్ గ్రామాల్లోని ఆలయాలు శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. నవసిద్దులు నడయాడిన నేలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి నిర్విరామ కృషి చేశారు. శివాలయంలోనిరాతి గుహలో ఉన్న స్వయంభు శివలింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన సిద్దుల గుట్ట కావడంతో ఇక్కడ దైవం ఉందని భక్తులు నమ్ముతారు. ఘాట్ రోడ్ నిర్మాణానికి 8 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా నిర్మాణం పనులు పూర్తయ్యాయి. గత సంవత్సరం జూన్ నెలలో సిద్ధల గుట్టను సందర్శించిన కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ ఇక్కడి ఆలయాలను ప్రకృతి అందాలను చూసి ముగ్ధులయ్యారు..

ప్రత్యేకతను సంతరించుకున్న ఘాట్ రోడ్డు..

గుట్ట పైకి వెళ్లేందుకు గతంలో ఉన్న ఘాట్ రోడ్డును విస్తరించారు. 8 కోట్ల నిధులతో 40 ఫీట్ల వెడల్పుతో ఘాట్‌రోడ్ ఏర్పాటు చేయగా గుట్టపైకి 40 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అందుబాటులోకి వచ్చాయి. వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. నేడు సిద్దులగుట్టపై శివరాత్రి వేడుకలు, ఆదివారం ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. సిద్దుల గుట్టకు వచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిల్లు, టెంట్లు, షెడ్లు, తాగునీరు, మూత్రశాలలు, స్నానపు గదులు ఏర్పాటు చేశారు.

ఆధ్యాత్మిక క్షేత్రానికి భక్తులు తరలిరావాలి

ఆశన్న గారి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే, ఆర్మూర్.

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేకతను సంతరించుకున్నది సిద్దులగుట్టపై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ సహకారాలతో సిద్దుల గుట్టను మరింత అభివృద్ధి చేశాం.

శివాలయాలు ముస్తాబు

భీంగల్:శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామలలో శివాలయాలు ముస్తాబు చేశారు. భీంగల్ పట్టణకేంద్రంలోని నందిశ్వరాలయం వద్ద సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ ఆధ్వర్యంలో శక్రవారం అగ్ని గుండాలకు చేవట్టే స్థలాన్ని భూమిపూజ చేశారు. అలాగే బడా భీంగల్ రాజరాజేశ్వర ఆలయం వద్ద వీడీసీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని వసతులను కల్పించేందుకు పనులు చేశారు.



ఆర్మూర్‌లో గుట్టపైకి వెళ్లేందుకు సందర్శకుల సౌకర్యార్థం రేకుల షెడ్డు



ఆర్మూర్‌లో గుట్టపై గల నవనాథ సిద్దులు

ప్రకృతి అందాలకు నిలయం సిద్దుల గుట్ట

ఏనుగు శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్



పట్టణంలోని నవనాథ సిద్దలగుట్ట ప్రకృతి అందాలకు నిలయంగా చెప్పవచ్చు. పండగల సమయంలోనే కాకుండా ప్రతిరోజు ఇక్కడికి స్నేహితులు కుటుంబ సభ్యులతో భక్తులు రావడం ప్రత్యేకత..

పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానంలో పూజలకు ఏర్పాట్లు

ప్రతి ఏటా 45 క్వింటాళ్లతో మహాన్నదానసత్రం

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో మర్రిచెట్టు వృక్షం రెండు వందల ఏళ్ల క్రితం నుంచి ఉన్న (పడిలేచిన మర్రిచెట్టు వృక్షం) ఇక్కడ శ్రీ మహా శివలింగేశ్వర స్వామి కొలువై ఉన్నారు. 2005 జనవరి 28 తేదీన భారీ ఈదురుగాలులకు మర్రిచెట్టు నేలకొరిగింది. 33 అడుగుల వృత్త విస్తీర్ణం ఉన్న ఈ మహా వృక్షం కూకటివేళ్లతో పడిపోయింది. అనంతరం అదే సంవత్సరం జూన్ 28న మానవ ప్రయత్నం లేకుండా యథాస్థానంలో నిలబడిందని గ్రామస్తులు తెలిపారు. ఆనాటి నుంచి రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి మొదలుకొని పక్క రాష్ట్రలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలివస్తు ముడుపులు కడుతూ శ్రీ మహా శివలింగేశ్వర స్వామికి మొక్కులు తీర్చుకుంటున్నారు.



ఏర్పాట్లు పూర్తిచేశాం

కంచు సర్సయ్య, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు

పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం శ్రీ మహా శివలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశాం. ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహిస్తున్నాం.

ముప్కాల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్థానిక ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు సరోజన లక్ష్మీ ఇచ్చిన శిక్షణలో రాటుదేలుతూ (బ్లైండ్ మేన్స్ స్మార్ట్ స్టిక్) తయారు చేశారు. ఆ స్టిక్ తయారీని శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ విధంగా విద్యార్థులు అటల్ లాబ్ ను సద్వినియోగం చేసుకొని మరిన్ని పరికరాలు తయారు చేసి పాఠశాలకు మంచి పేరు తేవాలని ప్రధానోపాధ్యాయులు గుండోజి నరేందర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుండోజి నరేందర్, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీమాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని చాటాలి



క్రీడలకు హాజరైన క్రీడాకరులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని శ్రీ చైతన్య స్కూల్ చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య సూచించారు. స్కూల్లో జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని ఏడు బ్రాంచ్‌ల జోనల్ స్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఆర్ ఐ రాజు, ప్రిన్సిపాల్ ప్రవీణ, డి జి యం లక్ష్మణరావు, కోఆర్డినేటర్లు , ఇన్చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పైచదువుల కోసం రూ.25వేల డిపాజిట్



డిపాజిట్ బాండును అందజేస్తున్న సునీల్ యువసేన సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్ గ్రామానికి చెందిన గమ్మత్తుల రత్నాకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. కొద్దిరోజుల క్రితం మృతుడి కుటుంబ సభ్యులను ఆరేంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. ఆ సమయంలో ఇంటికి పెద్ద దిక్కు మరణించడంతో వారి కుటుంబం తీవ్ర దుఃఖంలో ఉండడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్నారు. స్పందించిన ఆయన మృతుడు రత్నాకర్ కూతురు పైచదువుల కోసం రూ. 25వేలు ఆమె పేరు మీద డిపాజిట్ చేస్తానని హామీని ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో కూతురు సమంత పేరు పై ఖాతా తెరిచి, రూ.25వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ బాండ్ ను ఆయన కుటుంబ సభ్యులకు సునీల్ యువసేన సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో సునీల్ యువసేన సభ్యులు పాలెపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరాటేపై శిక్షణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని గన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు వీరలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినులకు కరాటే శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరలక్ష్మి మాట్లాడుతూ.. ఈ కరాటే శిక్షణ ఒక నెల రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థినులకు తమ ఆత్మ రక్షణకోసం ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పీఈటీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు డాక్టర్లు, సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో కంటి వెలుగు డాక్టర్లను, సిబ్బందిని సర్పంచి, ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. కంటి వెలుగు ప్రారంభం నుంచి నేటి వరకు అత్యుత్తమ సేవలందించినటువంటి కంటి డాక్టర్లను సిబ్బందిని ఏఎన్ఎం ను ఆశావర్కర్లను శాలువాలతో సన్మానించారు. శుక్రవారంతో కంటి వెలుగు కార్యక్రమం ముగియడంతో వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ బాలకిషన్ ఎంపీటీసీలు గంగారెడ్డి తలారి మరియు సతీష్ వార్డు సభ్యులు ఏఎన్ఎం ఆశ వర్కర్లు కంటి వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- బాజిరెడ్డిని కలిసి బొకేలు అందించి కేట్ కట్‌చేయించిన ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు
- గజమాలతో ఘన సన్మానం

నవతెలంగాణ-విలేకరులు

రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్, జన్మదిన వేడుకలు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనం నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. నాయకుల ఆధ్వర్యంలో కేకులు కట్‌చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ధర్పల్లి :నిజామాబాద్ గ్రామీణ నియోజక వర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గ నలు మూలలనుండి ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల సర్పంచులు, సొసైటీ చైర్మెన్లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, నాయకులు, అధికారులు అభిమానులు వేల సంఖ్యలో గురువారం అర్ధరాత్రి నుండి జిల్లాకేంద్రంలోని ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తారు, అభిమానులు తెచ్చిన కేకులు కట్ చేశారు, పూల బొకేలతో, శాలువాలతో సత్కరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తనయుడు బాజిరెడ్డి జగన్ మోహన్ బాజిరెడ్డి జగన్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదినం ఉండడంతో వారిని కలిసేందుకు బయలుదేరి వెళ్లారు, కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, మండల అధ్యక్షుడు మైపాల్ యాదవ్, సొసైటీ చైర్మెన్లు మల్లికార్జున్, ధర్మయ్యగారి రాజేందర్ రెడ్డి, మ్యాదారం రాజేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రాజ్పాల్ రెడ్డి, ఆర్మూర్ పెద్ద బాలరాజ్, కిషోర్ రెడ్డి, హెచ్. వెంకన్న, సుభాష్, మంచికంటి నరేందర్, లొక్కిడి రాములు, కుర్రోళ్ళ రమేష్, కొండా శేఖర్, వెంకటేష్, దారావత్ గోపాల్, దేవేందర్, భగవంత్ రెడ్డి, లింబియా నాయక్, గుగులోత్ స్వామి, ప్రతాప్ గౌడ్,కోటి శేఖర్ రెడ్డి, పసుల గంగాధర్, నూకల రమేష్, శంకర్ నాయక్, శర్మన్, తదితరులు పాల్గొన్నారు,



డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి:టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ జన్మదినాన్ని పురస్కరించుకొని డిచ్‌పల్లి, ఇందల్ వాయి మండల కేంద్రాలతోపాటు, ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ శ్రేణులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి నుంచి ఎమ్మెల్యే స్వగృహంలో మండల నాయకుల కోలాహలం శుక్రవారం సాయంత్రం వరక కొనసాగింది. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవతా సదన్‌లో కుటుంబ సమేతంగా పాల్గొని పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నా రు. అనంతరం పిల్లలకు కేక్ తినిపించి, తనవంతుగా ఆర్థిక సాయం10వేల రూపాయల చెక్కును సదన్ కేర్ టేకర్ రమేష్‌కు అందజేశారు. ఇందల్‌వాయి మండల ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రఘునాథన్ రాము ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించారు. లోలం మల్లపుర్ ఎంపిటిసి డీకోండ సరిత సుధీర్, ఇందల్ వాయి ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, సంస్థాన్ సిర్నాపల్లి ఎంపిటిసి కచ్చుకాయల అశ్విని శ్రీనివాస్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.మండల కేంద్రాల్లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు బాజీరెడ్డి జగన్మోహన్, ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి : స్వీట్ తినిపిస్తున్న ఎంపీపీ

నిజామాబాద్‌రూరల్:రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రూరల్ నియోజకవర్గంలోని శాస్త్రి నగర్ గ్రామంలో నిర్మల హృదయ వృద్ధాశ్రమంలో జిల్లా యువ నాయకులు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్ కేక్ కట్ చేసి వృద్ధులకు పళ్ళను పంపిణీ చేశారు. అనంతరం నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి బాజిరెడ్డి జగన్‌మోహన్ ప్రారంభించి రక్తాన్ని డొనేట్ చేశారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కేసీఆర్ సేవాదళం కన్వీనర్ దేవేందర్ , సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాజరెడ్డి గోవర్ధన్ కుటుంబ సభ్యులతో బోర్గం శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లింగేశ్వర గుట్ట ఆశ్రమం మల్లారం గ్రామంలో లింగేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోర్గం గ్రామంలో వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, శ్రేయోభిలాషులతో కేక్ కట్ చేశారు. ఎంపీపీ ప్రేమ్‌దాస్ నాయక్ ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రకాష్, ఉప సర్పంచ్ మోతి, పార్టీ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వసంతరావు, లింగితాండ సాయిలు, తదితరులు సారంగపూర్ హనుమాన్ ఆలయంలో పూజలు చేయించారు. బాజిరెడ్డి గోవర్దన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



రఘునాథన్‌రాము ఆధ్వర్యంలో గజమాలతో సన్మానిస్తూ..

కంఠేశ్వర్:ఆర్టీసీ చైర్మన్ రూరల్ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్దన్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛని అందించి శాలువాతో నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, మాజీ మేయర్ ఆకుల సుజాత, ఘనంగా సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మనుపెకప పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మోపాల్:నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్, సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో లింగం నాయక్, మండల అధికారులు కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

సిరికొండ:ముఖ్యమంత్రి కేసీఆర్, రూరల్ ఎమ్మెల్యే టీఎస్ ఆర్టీసీ చెర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, ప్యాడ్ లు, జామెట్రి బాక్స్ లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, బీజేఆర్ కన్వీనర్ల ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, మాన్ సింగ్ నాయక్, మల్లెల సాయి చరణ్, సర్పంచ్‌లు రాజారెడ్డి, చిన్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సీతాదేవి, గ్రామశాఖ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, అన్సర్, రాజేందర్, చిగురు శ్రీనివాస్, గౌస్ బాషా, వీడీసీ చెర్మెన్ భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్పల్లి : ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



సిరికొండ : పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్న నాయకులు

శివలింగం, నంది విగ్రహాల బహుకరణ



అందజేసిన నందివిగ్రహం

నవతెలంగాణ-నవీపేట్

తేజస్ డిఫెన్స్ అకాడమీ సతీష్ రావు ఆధ్వర్యంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని అల్జాపూర్ గ్రామ వీరశైవలింగాయత్ సమాజ్ వారి కోరిక మేరకు అల్జాపూర్ గ్రామానికి శివలింగం, నంది విగ్రహాలు, పూజ సామాగ్రి తదితరాలు కలిపి ముప్పై వేల రూపాయలతో కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్‌లో ఏక శిలతో తయారు చేయించి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తేజస్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ సతీష్ రావు మాట్లాడుతూ... అందరికీ శివరాత్రి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సతీష్ రావు తల్లిదండ్రులు చెట్టుకింది భారతి, నాగారావు పటేల్, మౌనిక, అనికేత్ రావు, నాయకులు డి.సంజీవ్ లాలూ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మహాదేవ్, మనోజ్, శివరాం పటేల్, తుకారాం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు పట్టణ నూతన కమిటీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మాల మహానాడు పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల.నాగరాజు తెలిపారు. నిజామాబాద్ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్, నిజామాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య అధ్యక్షతన జిల్లా కార్యదర్శి నాంది వినయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ముఖ్య సభ్యుల ఆధ్వర్యంలో పట్టణ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. మాల మహానాడు అధ్యక్షులుగా ఎడ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శిగా బట్టి గంగాధర్, కోశాధికారిగా సిద్దం రాజేందర్, ఉపాధ్యక్షులుగా కే.దేవయ్య, సల్ల బాలయ్య, బి.లింగన్న, రామ్ చందర్, టీపీ నారాయణ, బాలస్వామి, ఏ.నరసింహులు, సక్కి.సాయన్న, కార్యనిర్వాహక కార్యదర్శిటీ బి.అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా దడిగ, గంగాధర్, ఇఎన్ సూర్యరాయణ, నీరడి వినయ్‌ను ఎన్నుకున్నారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-నవీపేట్

మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన లోకం నర్సయ్యకు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా సేవలు చేస్తున్న లోకం నర్సయ్య మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం అందరికీ గౌరవ కారణమని అన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, చైర్మన్ అబ్బన్న, తెడ్డు పోశెట్టి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

వార్డుల పరిశీలన


కాలనీలను పరిశీలిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-గాంధారి

గాంధారిలోని అన్నివార్డులో సర్పంచ్ మామ్మాయి సంజీవ్ యాదవ్ శుక్రవారం తిరుగుతూ వార్డులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో సమస్యలను పరిష్కరించాలని సంబంధింత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పత్తి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ మెంబర్ ముస్తఫా, వార్డ్‌మెంబర్లు సాయిలు, సాయిబాబా, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులుగా భోక్రే శేఖర్



నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన సాలూర మండల రేషన్ డీలర్ల యూనియన్‌ను శుక్రవారం సాలూరలో రేషన్ డీలర్లు ఎన్నుకున్నారు. సాలూర రేషన్ డీలర్ల యూనియన్ తొలి మండలాధ్యక్షులుగా హున్స రేషన్ డీలర్ భోక్రే శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సాలూర రేషన్ డీలర్ రాహుల లక్ష్మణ్‌ను డీలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో నాయకులుగా ఎన్నుకున్న రేషన్ డీలర్ల సమస్యల సాధనకై తనవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ మమతను, రెవెన్యూ సిబ్బందిని రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- ఎంఈఓ నాగనాథ్


ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈఓ నాగనాథ్

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులు చదువుతో పాటు, ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త ప్రాజెక్టులను తయారుచేసి భావి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని బోధన్ ఎంఈఓ నాగనాథ్ అన్నారు. శుక్రవారం సాలూర మండలంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌ను ఆయన ప్రారంభించి విద్యార్థులచే తయారుచేసిన ప్రదర్శనలను ఆయన తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఇప్పటి నుంచే కొత్త అంశాలను నేర్చుకోవాలని, సరికొత్త ఆలోచనలతో ప్రాజెక్టుల తయారీలో నిరంతరం అన్వేషించాలని తద్వారా భవిష్యత్తులో సమాజ అభివృద్ధికి పాటుపడే అవకాశం ఉంటుందని, అంతేకాకుండా ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. ఓ విద్యార్థి తెల్ల కాగితాన్ని రోలర్‌లో వేస్తే కరెన్సీ నోటు బయటికి రావడం అనే ప్రాజెక్టు అమితంగా ఆకట్టుకుంది. పర్యావరణ పరిరక్షణ, కూలర్ తయారీ, బ్యాటరీతో నడిచే సైకిల్ లాంటి ప్రదర్శనలు అహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు ఇల్తెపు శంకర్, ఉషోదయ విద్యాసంస్థల చైర్మెన్ సూర్యప్రకాశ్, ప్రజ్ఞశ్రీ హైస్కూల్ డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు సన్మానం


మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఖండేరావ్ పటేల్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన్ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవీ బాధ్యతలు అప్పగించిన జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు ఎల్లా వేళలా అందుబాటులో ఉండి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అంతేకాకుండా పార్టీ కోసం పని చేస్తున్న వారికి ప్రజలకు సేవ చేసే అవకాశం తప్పక కలుగుతుందని అన్నారు. ఈ సభకు వచ్చిన మండల ప్రజాప్రతినిధులు ఆయన్ను కలిలి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు విజయ్ దేశాయ్, సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులు తిర్మల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మమత, ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా లబ్దిదారులకు షాదీముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫతేపూర్, సాలంపాడ్, ఖాజాపూర్, జాడీజమాల్‌పూర్ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, సొసైటీ చైర్మెన్ జనార్ధన్, మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్, ఏఎంసీ వైస్ చైర్మెన్ షకీల్, మండల అధ్యక్షులు నరసయ్య, నాయకులు మౌలా, ఖాజాపూర్, ఫతేపూర్, హున్స సర్పంచ్‌లు నాగయ్య, అమీర్, గంగామణి పాల్గొన్నారు.

పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను స్థానిక సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు దుర్వాసన వస్తున్నాయని, తరగతి గదుల్లో ఫ్యాన్లు లేవని తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో ఉర్దూ మీడియం పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ వాణి సాయిరెడ్డి, ఎంపీపీ రజిని కిషోర్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్ శుక్రవారం ప్రారంభించారు. తొమ్మిది రోజులు వరకు బోర్గం గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫిరోజోద్దీన్, ఎంపీడీవో శంకర్, కంటి వెలుగు వైద్యాధికారిని కావ్య, గ్రామ కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మద్నూర్

డొంగ్లి మండలంలోని సిర్పూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కవిత శంకర్ పటేల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన సిర్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ రైతు వేదికలో సర్పంచ్ వికార్‌పాషా, ఎంపీటీసీ ఎస్.కె.అహ్మదు షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామంలో 12 మందికి ఈ చెక్కులను అందజేసినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, డైరెక్టర్ సాయిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు భూమేష్, వీఆర్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

- కేకులు కట్ చేసి వేడుకలు
- ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ


మద్నూర్ : కేక్ కట్ చేస్తున్న నాయకులు


కోటగిరి : అమ్మ అనాథాశ్రమంలో అన్నదానం..

నవతెలంగాణ-విలేకరుల బృందం

జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. పలుచోట్ల ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్‌రావు, జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, రైతుబంధు సమితి అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ ఐరేని నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచల శేఖర్, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

రాజంపేట్ : మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు దగ్గరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో, స్థానిక పాఠశాలల్లో పలకలు, బిస్కట్స్ ప్యాకెట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే మంచి విద్యా బుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిట్ల శ్రీను, సాయి, నరేష్, వరుణ్, నిఖిల్ అంగన్వాడీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, మండలాధ్యక్షులు విజయ్ దేశాయ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు విజేయ్ దేశాయ్, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ జాఫర్‌షా, మండల సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్నూర్ : మద్నూర్, డోంగ్లి, ఇరు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు సంగమేశ్వర్, శశాంక్ పాటిల్ ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో డోంగ్లి సింగిల్ విండో చైర్మన్ రామ్ పటేల్, మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, ఇరు మండలాల్లో గల ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బోధన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బోధన్, సాలూర మండలాల్లో నాయకులు ఘనంగా నిర్వహించారు. సాలూర మండల తహశీల్దార్ కార్యాలయలో ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మమతతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయి, వైస్ చైర్మెన్ షకీల్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, సొసైటీ చైర్మెన్ జనార్ధన్, మండలాధ్యక్షులు నర్సయ్య, కార్యదర్శి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ..

బీఆర్ఎస్ బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ జిల్లా ఆసుపత్రిలో పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ రోగులకు పండ్లను పంపిణీ చేశారు. పలుచోట్ల కార్యకర్తలు కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం..

సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏకచక్ర సేవసమితి, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ వారి మీల్స్ ఆన్ వీల్స్ వాహనంపై పేదలకు ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వి.ఆర్.దేశాయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ షకీల్, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత దేశాయ్, ఎన్‌డీసీబీ డైరెక్టర్లు గిర్దావర్ గంగారెడ్డి, శరత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దే రాజేశ్వర్, నర్సయ్య, సుదర్శన్ తదితరులున్నారు.

వర్ని : మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి సురేందర్‌రెడ్డి, వర్ని మండల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఎంపీపీ కే శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీరామ్, కుర్నపల్లి సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మండలం కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వాసవి రమేష్, టీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ దశరథ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ ముత్తినేని రవీంద్రరావు, సర్పంచ్ దండబోయిన సంజీవ్, రైతు బంధు మండలాధ్యక్షులు నారాయణరెడ్డి, ఎంపీటీసీలు ప్రవీణ్‌గౌడ్, తుపాకుల రజిత రాజేందర్‌గౌడ్, నాయకులు కాసర్ల రాజేందర్, కందూరి లింబాద్రి, రామడుగు హనుమాన్లు, పడిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండలంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను కోటగిరి బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు ఏజాస్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం అమ్మ అనాథాశ్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ ఆధర్వంలో అన్నదానం నిర్వహించారు.


జుక్కల్ : లొంగన్‌లో..


రామారెడ్డిలో..

నిజాంసాగర్ : మండలం సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే హన్మంతు షిండే, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ దపెదర్ రాజు, నాయకులు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, రమేష్‌గౌడ్, మండల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి, సీనియర్ నాయకులు రఫిక్, సర్పంచులు మీర్జా కలీం బేగ్, ఎమ్మెస్ రమేష్ కుమార్, వికార్ పాషా, సింగిల్ విండో చైర్మన్లు ఇమామ్ బేగ్, మొయినుద్దీన్, ఎంపీటీసీలు అసాధ్ బేగ్, గడ్డం స్వప్న రామచందర్, లతా భూమేష్, అజ్మల్ ఉన్నిసా, చింతకుంట లక్ష్మి, మొగులాభాయ్, జాదవ్ సునీత, వెలుమల సునీత నరసయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య, మార్కెటింగ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ధనుంజయ్, ముళ్ళపూడి శ్రీదేవి, హాజీ ఖాన్, అగ్గి నారాయణ, తిరుపతి, రాము తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండల కేంద్రంలోని దక్షణకాశి శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా దేవాలయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు మీద ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు లక్ష్మణ్, నారాయణ, మల్లయ్య, లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ..

మండలంలోని కంచర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ మట్టె చంద్రకళ మాధవరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. లొంగన్, బస్వాపూర్, జుక్కల్, సావర్‌గావ్, ఖండేబల్లూర్, చిన్నఎడ్గి, జుక్కల్, డోన్గాం, దోస్‌పల్లిలలో సర్పంచులు పాల్గొని గ్రామాలలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మొక్కలను నాటారు. ఆసుపత్రులలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

- మండల సభలో సభ్యుల ఆగ్రహం

నవతెలంగాణ-రెంజల్

అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని మండల సభలో సభ్యుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రజిని కిషోర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారుల పనితీరుపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో అధికారులు ఎప్పుడు వస్తున్నారో తెలియడం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. ఇక మండలంలో మిషన్ భగీరథలో భాగంగా కొత్తగా 14 ట్యాంకులను ఏర్పాటు చేసినప్పటికీ సంవత్సరం గడిచినా కనెక్షన్లు ఇవ్వకపోవడం శోచనీయమని సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిలో ప్రజలకు నీటి అవసరం ఉంటుందని, భగీరథ నీరు సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదన్నారు. నిజాంషగర్ భూముల పట్టాలివ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వీరన్న గుట్ట తాండ సర్పంచ్ జాదవ్ గణేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల 340 సర్వే నెంబర్లు మూడు ఎకరాల 30 గుంటల భూమి అక్రమంగా కబ్జా చేసుకున్నారని సభ్యులు ఆరోపించగా.. తహసీల్దార్ రామచందర్ ఆ భూమి ప్రభుత్వందేనిని, త్వరలో దానిని స్వాధీనం చేసుకోనున్నట్టు తెలిపారు. విచ్చలవిడిగా మొరం అక్రమంగా తరలిస్తూ చెరువులను ప్రమాదకరంగా మారుస్తున్నారని, దీనిపై రెవెన్యూ, పోలీస్ శాఖ ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నవీపేట్ నుంచి కందకుర్తి వరకు ఆరు కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు పనులను వేగవంతం చేసినట్టు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ పేర్కొన్నారు. దూపల్లి నుచి గండిగుట్ట క్రాసింగ్ వరకు రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్టు ఆయన తెలిపారు. కందకుర్తి పుష్కర ఘాటు వద్ద కల్వర్టు కుంగిపోవడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడిన దృష్ట్యా రూ.95 లక్షల నిధులు మంజూరైనట్టు పీఆర్ఏఈ లిఖిత పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కేవలం వెయ్యి రూపాయల గౌరవ వేతనం ఇచ్చేవారని.. ఈ నెల నుంచి వారికి మూడు వేల రూపాయలకు ప్రభుత్వం పెంచిందని మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేక విజయ సంతోష్, మండల ఉపాధ్యక్షులు యోగేష్, తహసీల్దార్ రామచందర్, ఎంపీడీవో శంకర్, ఎంపీటీసీలు ఎస్.కె.అహ్మద్, అసాద్‌బేగ్, హజ్మల్ ఉన్నిసా, మొగులబాయి, గడ్డం స్వప్న, గంగాలతా భూమేష్, చింతకుంట లక్ష్మి, సర్పంచులు ఎమ్మెస్ రమేష్ కుమార్, శనిగరం సాయిరెడ్డి, మీర్జా కలీం బేగ్, వికార్‌పాషా, జాదవ్ గణేష్‌నాయక్, జాదవ్ సునీత, సునీత నరసయ్య, పార్ధవాని సాయిరెడ్డి, ముళ్ళపూడి శ్రీదేవి అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

వికలాంగులు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

వికలాంగులు స్వయం ఉపాధి కల్పన పథకాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారి తగనం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో బ్యాంకు లింకేజీ లేకుండా రూ.50,000 25యూనిట్లు, బ్యాంకు లింకేజ్ మూడు యూనిట్లు కేటాయించినట్టు పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడోయాత్ర

నవతెలంగాణ-కోటగిరి

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి మండలంలోని రెండవ రోజు హాత్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా కోటగిరి మండల కేంద్రంతో పాటు మండలంలోని గన్నారం, లింగాపూర్, కొత్తపల్లి, బస్వాపూర్, గ్రామాల్లో టీపీసీసీ సభ్యులు బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి కాసుల బాల్‌రాజ్ గడపగడపకూ తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఎండగడుతూ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏవైనా సమస్యలుంటే వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం రాగనే పరిష్కరిస్తామని, ఇందిరమ్మ హయాంలో బలహీన వర్గాలకు అదుకున్నట్టు సమస్యలను పరిష్కరిస్తామని, రైతులకు అండగా ఉంటూ ఒకే దఫలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెల్పించాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు హన్మండ్లు, నిజామాబాద్ డీసీసీ ఉపాధ్యక్షులు గంగాధర్ దేశాయ్, నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కొట్టం మనోహర్ (ఎంపీటీసీ) సుంకిని హన్మంత్, బాన్సువాడ మండలాధ్యక్షులు మంత్రి గణేష్, బీర్కూర్ మండలాధ్యక్షులు బోయిని శంకర్, సుంకిని మాజీ సర్పంచ్ మల్లు గొండ, వహీద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు నైపుణ్య పరీక్షలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కొచ్చేరువులో శుక్రవారం మత్స్య శాఖ ఏడీ వరదారెడ్డి, అధికారులు ఆధ్వర్యంలో మత్స్య కార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్షలను నిర్వహించారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన 26 మంది ముదిరాజ్ మత్స్య కార్మికులకు, లింగంపేట్ మండలంలోని కొండాపూర్, మంబోజిపేట్, భవానీపేట గ్రామాలకు చెందిన బెస్త మత్స్యకార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్షలను నిర్వహించారు. ఈ వృత్తి నైపుణ్య పరీక్షలలో మొదటగా ఈతకొట్టడం, విసురుడు వల వేయడం, పెద్ద వల లాగడం పరీక్షలు నిర్వహించారు. నైపుణ్యం ప్రదర్శించిన వారికి మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీలో సభ్యులుగా చేరుస్తామని ఏడీ వరదారెడ్డి తెలిపారు. వృత్తి నైపుణ్య పరీక్షలు నెగ్గని వారికి మరోమారు అవకాశం ఉందని అన్నారు. చేపల వృత్తిపై ఆధారపడిన ముదిరాజ్ కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ సభ్యత్వం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు విఠల్ ముదిరాజ్ కోరారు. చెర్వు శిఖం ఉండి.. సభ్యత్వాలకు అవకాశం ఉంటే వెంటనే, వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించి మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీలో సభ్యులుగా చేర్చాలని కోరారు. కార్యక్రమంలో కోఆపరేషన్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాసులు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బి.విఠల్ ముదిరాజ్, సర్పంచ్ రవీందర్‌గౌడ్, లక్ష్మాపూర్ సొసైటీ అధ్యక్షులు సాయిలు ముదిరాజ్, మహాసభ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నైపుణ్య పరీక్షలు నిర్వహించిన దృశ్యం

సాగు భూములకు పట్టాలివ్వాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని మందర్న గ్రామంలో గత 30 సంవత్సరాల నుంచి నిరుపేద దళిత రైతులు సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని మహిళ రైతులు కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం సాలూర మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మమతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మందర్న సర్పంచ్ రావుబా గంగాధర్ మాట్లాడుతూ.. 30 సంవత్సరాల క్రితం నుంచి ప్రభుత్వ భూమిని ఆధారంగా చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న నిరుపేద దళిత కూలీలకు ప్రభుత్వం పట్టాలను ఇస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంది వారికి లబ్ది చేకూరే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం వారికి పట్టాలు లేకపోవడంతో రైతు బంధు, రైతుబీమా, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయం అందకపోవడంతో నిరుపేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కావున ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ స్పందించి నిరుపేద దళిత రైతులకు పట్టాలను అందించేలా కృషి చేయాలని కోరారు. దళిత నాయకులు నాగరావు, చాందు, ప్రకాష్, గ్రామస్తులున్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని వివేక్ నగర్ తండాలో సేవాలాల్ మహారాజ్ జగదాంబ టెంపుల్ కు సీసీ రోడ్డు పనులను ఎంపీపీ కుంచాల విమల రాజు శుక్రవారం ప్రారంభించారు. 15 లక్షల సిసి రోడ్డు మంజూరు చేయించిన బాజిరెడ్డి గోవర్ధన్ కు వివేక్ నగర్ తండా సర్పంచ్ ధూలీబాయి మంతియా నాయక్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి ఎంపీటీసీ 2 మరీయ సతీష్ మండల్ కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్ ఉప సర్పంచ్ వెంకట్ నాయక్ సెక్రెటరీ శ్రీనివాస్ మరియు తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణ పరిధిలోని మామిడిపల్లి సర్వ సమాజ్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరానికి శుక్రవారం విశేష స్పందన లభించింది. స్థానిక కౌన్సిలర్లు మేడిదాల రవి గౌడ్, కోన పత్రి కవిత కాశీరాం, ఆకుల రాము, వీడీసీ అధ్యక్షులు వెల్మల మైపాల్ తదితరులు స్థానిక ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతిరోజు 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేస్తున్నట్టు ఇంచార్జ్ వైద్యురాలు రూబీ నా తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రవి, ఆరోగ్య కార్యకర్త శ్యామల, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు

- శైవక్షేత్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-విలేకరులబృందం

శివరాత్రి పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తబు అయ్యాయి. ఉత్సవాల కోసం ఆయా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యుత్‌దీపాలతో అలంకరించారు.



తాడ్వాయిలో వేడుకలకు ముస్తాబైన ఆలయం

తాడ్వాయి : మండలంలోని సంతాయిపేట శివారులోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ఉత్సవాలకు ముస్తాబయింది. స్వయంభు శ్రీ భీమేశ్వర స్వామిని పూలతో, తోరణంతో ముస్తాబు చేశారు. కృష్ణాజివాడి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, చిట్యాల శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, దేమికలాన్ లోని పార్వతి దేవి ఆలయాలు ముస్తాబు అయ్యాయి.

పిట్లం : పిట్లం గ్రామ రాజన్న కుంటలో వెలిసిన రాజరాజేశ్వర ఆలయంతో పాటు , తిమ్మానగర్ బసవేశ్వర ఆలయలను కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా , రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. 18న శివరాత్రి ఉదయం నుంచి అర్చనలు, అభిషేకాలు, ఉపవాస దీక్షలు, జాగరణ 19న పండ్లు , అన్నదానం 20న తీర్థ ప్రసాదాల వితరణ చేపట్టనున్నట్టు తెలిపారు.

భిక్కనూర్ : మండలంలోని కంచర్ల గ్రామంలో ఉన్న అతి పురాతనమైన నాగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెంకీ (ఫ్రెండ్స్) యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శివరాత్రి ప్రత్యేక పూజలు, శివరాత్రి జాగరణ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఒగ్గు కథ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వెంకీ (ఫ్రెండ్స్) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

పండ్లకు డిమాండ్.. పెరిగిన ధర

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

శివరాత్రి పురస్కరించుకొని పండ్లకు డిమాండ్ ఏర్పడటంతో ధరలకు రెక్కలొచ్చాయి. ఒక్కో రకం పండు మీద రోజువారీ కంటే కనీసం కిలోకు రూ.20 నుంచి 40 రూపాయల వరకు ధరను వ్యాపారులు అమాంతం పెంచారు. పండుగ పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రధాన చౌరస్తాల వద్ద పండ్ల దుకాణాలు వెలిశాయి. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా పండ్ల రేట్లు చాలా పెరిగాయి. డజన్ అరటి పండ్లు 30 రూపాయల నుంచి 40 రూపాయల వరకు అమ్మితే శివరాత్రి సందర్భంగా 60 నుంచి 70 రూపాయలకు విక్రయిస్తున్నాయి. పుచ్చకాయ కిలో 15 ఉండగా.. 20కి పెరిగింది. దీంతో పాటు కూరగాయల ధరలు సైతం పెరిగింది. డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడంతో అదును చూసి వ్యాపారులు ధరలు పెంచుతున్నారు.



ఆగిఉన్న లారీని ఢీకొన్న ప్రయివేటు బస్సు

- 15 మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఆర్మూర్



గాయపడిన వ్యక్తిని తరలిస్తున్న పోలీసులు

ఆగిఉన్న లారీని ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో అందులో ఉన్న 15 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన ఆర్మూర్‌లోని పెర్కిట్ 44 జాతీయ రహదారిపై శుక్రవారం ఉద యం చోటుచేసుకుంది. రాయచూర్ నుండి హైదరాబాద్‌కు 38 మంది ప్రయాణీకులతో వెళు తున్న ప్రయివేటు బస్సు.. పెర్కిట్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. కాగా బస్సు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. రోడ్డు ప్రమాదం జరుగగా జాతీయ రహదారిపై వచ్చి పోయే వాహనాలు నిలిచిపోగా క్రేను సహాయంతో స్థానిక పోలీసులు బస్సును పక్కకు జరిపి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన వారిని పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులకు మరి కొందరిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఘటన స్థలానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు, ఎస్సై రాము సిబ్బందితో చేరుకొని క్షతగాత్రులను దగ్గర ఉండి అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

- చలిమంట కాచుకుంటుండగా చీరకు అంటుకున్న నిప్పు

నవతెలంగాణ-పిట్లం

చలిమంటలు కాచుకుంటుండగా.. ప్రమాదవశాత్తు చీరకు మంటలు అంటుకొని తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న మహిళ.. పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందింది. ఈ ఘటన మండలంలోని రాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై విజయ్ కొండ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కిందింటి నర్సవ్వ (45) ఫిబ్రవరి 15న తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో తన ఇంట్లో చలి ఎక్కువగా ఉందని పొయ్యిలో మంట పెట్టుకుని అక్కడే మంట దగ్గర నిద్రించగా ప్రమాదవశాత్తు మంటలు చీరకు అంటుకొని ఆమెకు కాలిన గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. కుమారుడు సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

నాణేలు ఏరుకోవడానికి వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పిట్లం

మంజీరా నదిలో నాణేలు(పైసలు) ఏరుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందిన ఘటన బొల్లాక్‌పల్లిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ విజయ్ కొండ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొల్లాక్‌పల్లి గ్రామానికి చెందిన ఒడ్డె ఎల్లయ్య (45) గురువారం ఉదయం 11 గంటలకు గ్రామ శివారులోని మంజీరా నదిలోకి నాణేలు (పైసలు) ఏరుకోవడానికి వెళ్ళగా అతనికి సొమ్ము వచ్చి ప్రమాదవశాత్తు నీటి మునిగి చనిపోయాడు. శుక్రవారం శవం నీటిలో తేలియాడుతుండగా అటువైపు వెళ్లిన వాహనదారులు గుర్తించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో మృతుడు ఒడ్డె ఎల్లయ్యగా గుర్తించారు. మృతుడి భార్య సాయవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్టు రైల్వే కానిస్టేబుల్ మహబూబ్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి సుమారు (42) గల వ్యక్తిని గుర్తు తెలియని రైలు నుంచి జారి పడి అక్కడికక్కడే మృతి చెంది ఉండవచ్చుని తెలిపారు. మృతదేహాన్ని పంచనామా చేసి జిల్లా కేంద్రంలోని మార్చురీకి తరలించినట్టు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-రెంజల్

చెరువులో విద్యార్థి మృతదేహం లభ్యమైన ఘటన మండలంలోని తాడ్‌బిలోలిలో చోటుచేసుకుంది. ఎస్ఐ సాయన్న వివరాల ప్రకారం రాజీవ్‌నగర్ కాలనీ దుబ్బ ప్రాంతానికి చెందిన జిల్లా అరుణ్ కుమార్ (21) డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కాగా చెరువులో శవమై తేలాడు. ఆత్మహత్య చేసుకున్నాడా..? లేక ప్రమాదవశాత్తు మృతిచెందాడా..? వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనం వేలంపాట

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎల్లారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాన్ని ఈ నెల 22వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్టు సీఐ షకీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీవీఎస్ మ్యాక్స్ ఫోర్ ఆర్ నెంబర్ వాహనం ఉందని, డిపాజిట్ రూ.3000 చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. ఈ వేలంపాట 22 న ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిలో ఉంటుందని పేర్కొన్నారు.

బండ ప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి



పుష్పగుచ్చం అందజేస్తున్న ఇమ్మడిగోపి

తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ బండ ప్రకాష్ ను శుక్రవారం ధర్పల్లి మాజీ ఎంపిపి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి ఇతరులతో కలిసి హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి పులమలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గౌరవ సలహాదారుడు సీనియర్ జర్నలిస్ట్ పిట్టల రవీందర్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్, ముదిరాజ్ యూత్ కో-ఆర్డినేటర్ బొక్క శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

20,21 తేదీలలో జరిగే బీఈడీ పరీక్షలు వాయిదా వేయాలి

- పరీక్షల నియంత్రణ అధికారికి వినతి



వినతినిస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

20,21 తేదీల్లో జరిగే బీఈడీ ప్రయోగ పరీక్షలను వాయిదా వేయాలని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిణి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అరుణకు పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా యుజిసి నెట్ పరీక్షలు 21 నుండి 24 తేదీ వరకు జరుగుతున్నాయని దీనివల్ల 20, 21 తేదీల్లో జరిగే బీఈడీ ప్రయోగ పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే అశూర్, నాయకులు మహిపాల్ పాల్గొన్నారు.

పరీక్షల్లో ముగ్గురు డిబార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన యూజీ 1వ సెమిస్టరు (రెగ్యులర్) పరీక్ష లో 10,425మంది విద్యార్థులకు గాను 9564మంది హాజరయ్యారని, 861 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలంగాణ యూనివర్సిటీ పరిక్షల నియంత్రణ అధికారిణి ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ తెలిపారు. మధ్యాహ్నం జరిగిన మొదటి సెమిస్టరు తెలుగు సబ్జెక్ట్ పరీక్షలో ఇద్దరు, అరబిక్ సబ్జెక్ట్ లో ఒకరు భీంగల్ సాయి సిద్దార్థ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రంలో డిబార్ అయ్యారని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ అరుణ వివరించారు.

సీపీఐ (యంఎల్) ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 22 న సీపీఐ (యం ఎల్) ప్రజా పంథా ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రజా పంథా సబ్ డివిజన్ కమిటీ అధ్వర్యంలో శుక్రవారం కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధ్బంగా సీపీఐ యం ఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు బి. దేవరం, సబ్ డివిజన్ కార్యదర్శి ముత్తెన్న మాట్లాడుతూ.. భారత కమ్యునిస్టు విప్లవోద్యమం ఆరంభమై 103 ఏండ్లు అయిందన్నారు. నక్షల్బరి , శ్రీకాకుళ విప్లవోద్యమాల సాయుధ సంఘర్షణల కాలానికి 50 ఏండ్ల కాలం దాటిందని తెలిపారు. నూరేండ్ల కమ్యునిస్ట్ ఉద్యమం అర్థ శతాబ్దపు నక్షల్బరీ ఉద్యమ ఎన్నో పోరాటాలకు నెలవైందన్నారు. సోషలిస్టు సమాజ స్వప్నం నెలవేరాలని, దోపిడీ సమాజం పోవాలని ఉద్యమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈనెల 22వన నాయకులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎక్కడికక్కడ సభలు నిర్వహించాలని తెలిపారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో సభ, జెండా ఆవిష్కరణ ఉంటుందని వారన్నారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సబ్ డివిజన్ నాయకులు ఏపీ గంగారం, యు రాజన్న, శేఖర్,, బి కిషన్,, ఠాగూర్,రమేష్,లతో పాటు విద్యార్థి నాయకులు నికిల్, అరవింద్, నజీర్, శ్రీను, మనోజ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సీఐటీయూ నాయకులు

- సమస్యలను విన్నవించిన యూనియన్ ప్రతినిధులు

నవతెలంగాణ-కంఠేశ్వర్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును సీఐటీయూ నాయకులు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. కలిసిన అనంతరం పలు సమస్యలపై నిజామాబాద్ జిల్లా కలెక్టర్ తో వివరిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ కలెక్టర్‌తో మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులై కొండ జమున 2008 నుండి పాఠశాలలో జిల్లా పరిషత్ హై స్కూల్ గుత్పాలో మధ్యాహ్న భోజనం వండుతున్నారని, ఎలాంటి రిమార్కులు లేవని అయినా 2022 నవంబర్‌లో బిల్లు రాక యూనియన్ పిలుపులో భాగంగా వంట బంద్ చేశారన్నారు. ఎటువంటి లెటర్ పెట్టకుండా సమాచారం లేకుండా ఇతరులకు నియామకపత్రం ఇచ్చారన్నారు. కొందరు పని కట్టుకొని ఈమెను ఎలాగైనా తొలగించాలని చేసిన పని కాబట్టి అధికారులు సమీక్షించి పాతవారిని తీసుకోవాలని కోరారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా బంద్ ఉండగా కేవలం మండలంలోని గత్ప గ్రామంలో ఎండిఎంను తీసివే యడం సమంజసం కాదన్నారు. జిల్లా అధికారులు సమీక్షించి వారిని పనిలోకి తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక, సీఐటీయూ జిల్లా నాయకుడు కొండ గంగాధర్ పాల్గొన్నారు.

మత ఆచారాలు, మనోభావాలు కించపర్చొద్దు

- కలెక్టర్‌కు బీఐఎన్ వినతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రపంచ ప్రజల కల్యాణం బౌద్ధంతోనే సాధ్యం అని అశోక్, శ్రీధర్, రాజమల్లు అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్(బిఐఎన్) రాష్ట్ర ఇంచార్జి బట్టి చెన్నయ్య, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు అశోక్ భాగ్యవన్, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ బట్టు, అంబెద్కర్ యువజన సంఘాల నాయకులు కొమ్ము రాజమల్లు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ... యునెస్కో, ప్రపంచ దేశాలు బుద్ధుని జన్మస్థలము గా చెపుతున్నటువంటి లుంబిని లో మురారి బాపు చేస్తున్న రామ కథా కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకిసున్నామన్నారు. బౌద్ధ మత ఆచార విశ్వాసనీయులు, పూలే అంబేడ్కర్ అభిమానుల మనోభావాలను కించపరుస్తూ, బౌద్ధ విహారాలను, ప్రాచీన బౌద్ధఆరమాలు అయిన అజంతా గుహలు, జున్నవ్ గుహలు కబ్జా చేసే సిగ్గులేని చర్యలను మానుకోవాలని అన్నారు. ఈ చర్యలకు పాల్పడుతున్న వారిపైన తక్షణ చర్యలు తీసుకోవాలని, లేని పక్షాన ప్రపంచ, దేశవ్యాప్తంగా బుద్దిస్ట్‌లను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దీనిపై కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ కు ఈ వినతి పత్రాన్ని 650 జిల్లా కేంద్రాలనుండి పంపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమములో బుద్దిస్ట్ నాయకులు శ్రీధర్, రాహుల్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్ర పూజలు చేస్తామని హత్య

- బంగారం, నగలు దోచుకొని పరారీ
- వృద్ధురాలి హత్య చేసును ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ-ఆర్మూర్



వివరాలు వెల్లడిస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్

వృద్దురాలి మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు. మంత్ర పూజలు చేస్తే ఇంట్లో కుటుంబ కలహాలు తగ్గుతాయని వృద్దురాలిని నమ్మించి ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ దగ్గరికి తీసుకెళ్లి హత్య చేసి బంగారు అభరణాలు దోచుకొని మృతదేహాన్ని నీటిగుంతలో పడేసినట్టు పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు.. శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు వివరాల ప్రకారం.. ఆలూరు మండల కేంద్రానికి చెందిన కొత్తూరు గంగ వృద్ధురాలు తప్పి పోయినట్టు స్థానిక పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కుటుంబ కలహాల జరుగుతున్నాయని ఆలూరుకు చెందిన వెంకటితో ఆమె బాధలు చెప్పుకోగా మాక్లూర్ మండలంలోని రామచంద్రపల్లి గ్రామానికి చెందిన సురేష్‌తో కలిసి గత సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీ టీవీఎస్ ఎక్సెల్ బైక్‌పై ఆలూరు నుండి మగ్గిడి గ్రామ శివారులోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తీసుకెళ్లారు. అక్కడ మంత్ర పూజలు చేసినట్టుగా నమ్మించారు. పక్కనే ఉన్న నీటి గుంతలో స్నానం చేయడానికి వెళ్ళమని చెప్పి చీరతో ఆమె గొంతుకు గట్టిగా చుట్టి హత్య చేశారు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు కమ్మలు, నల్లపూసల పేరు, గుండ్ల పేర్లను దోచుకొని శవాన్ని నీటి గుంతలో పడేశారు. విచారణలో భాగంగా ఆలూరులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. కాగా ఏ వన్ నిందితుడు వెంకటిపై ఆర్మూర్ పిఎస్ లో గతంలో పలు కేసులలో నిందితుడని తెలిపారు.. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా కృషిచేసిన ఎస్ హెచ్ ఓ సురేష్ బాబు, ఏఎస్ఐ షేక్ గఫర్, కానిస్టేబుళ్లు గంగా ప్రసాద్, డి ప్రసాద్ లకు జిల్లా పోలీస్ కమిషనర్ కె ఆర్ నాగరాజు అభినందించి రివార్డులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాము ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు పట్టివేత

నవతెలంగాణ-జుక్కల్

అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను జుక్కల్ తహసీల్దార్ గణేష్ పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తహసీల్దార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖండేభల్లూర్ జీపి పరిధిలోని బాలాజీనగర్‌లో చౌరస్తా వద్ద అక్రమంగా ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా కర్ణాటక రాష్ట్రంలోకి ఆరు లారీలలో ఇసుక తరలిస్తున్న క్రమంలో జుక్కల్ ఎస్ఐ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్ పటేల్ పట్టుకొని రెవెన్యూ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసినట్టు ఎమ్మార్వో తెలిపారు. తహసీల్దార్ గణేష్, ఆర్ఐ రామ్ పటేల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేపూర్‌లో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి మందిరంలో మహాశివరాత్రి సందర్భంగా పూజా కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పురోహితుడు శ్రీ కిరణ్ కుమార్ జ్యోషి వారి అనుచరులతో యజ్ఞ హెూమం, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇందూరు సాయన్న, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సోక్కం సంజీవ్, బొబ్బిలి అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ జన్నపల్లి గంగాధర్, డీలర్ గణేష్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు జీపీ కార్యదర్శికి వినతి

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కొరకు అనుమతి ఇవ్వాలని బంజపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి గంగారాంకు ఛత్రపతి శివాజీ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ దాస్ వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. విగ్రహ ఏర్పాటుకు స్థలం అనుమతించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సందీప్‌కుమార్ తదితరులున్నారు.

పాఠశాల, కళాశాలల్లో కంటి వెలుగు నిర్వహించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని పీడీఎస్‌యూ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విద్యాసంస్థల్లో అనుమతిస్తే మరింత మందికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పాఠశాల, ఇంటర్ విద్యార్థులు వివరాలను పోర్టల్లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. 18 ఏళ్ల పైబడిన వారికి ఉపయోగపడేలా పోర్టల్ను రూపొందించటంతో అంతకంటే చిన్న వయస్సు వారిని అందులో నమోదు చేయటం ఇబ్బందిగా మారిందన్నారు. పోర్టల్ సరిచేసి విద్యార్థులకు సైతం అవకాశం కల్పించాలని తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకుని కళ్లద్దాలు తీసుకునేందుకు ఆర్థిక భారం అవుతుందని ఆందోళనా వ్యక్తం చేశారు. తక్షణమే కంటి వెలుగులో విద్యార్థులను చేర్చటం ద్వారా వారికి ఆర్థికభారాన్ని తగ్గించవచ్చని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే.అశుర్,జిల్లా నాయకులు మహిపాల్,నివాస్, సలీం లు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు, నాయకులు
- కేక్ కట్ చేసి పాలాభిషేకం

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి: తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మొక్కలు నాటారు. ఉప్లూర్ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గడ్డం స్వామి, మారు శంకర్, దయ్యా దేవయ్య, నూనవత్ లస్కర్, పెండె ప్రభాకర్, ఎంపిటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, పిప్పెర అనిల్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బిఆర్ఎస్ రాష్ట నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు ఏనుగు రాజేశ్వర్, బద్దం రాజశేఖర్, పాలెపు రవికిరణ్, చింత గణేష్, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్: భీంగల్ పట్టణకేంద్రంలో సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగారెడ్డి, ఐకెపి ఏపియం కుంట శ్రీనివాస్ ఆధ్వర్యలంలో శుభోదయం పాఠశాలలోని దివ్యాంగుల విద్యార్థులకు పండ్లను పంపిణి చేసి సంబురాలను జరుపుకున్నారు. మండలపరిషత్ కార్యాలయంలో యంపిపి మహేష్, జెడ్పీటసి చౌట్‌పల్లి రవి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురెంధర్, కౌన్సిలర్లు కేసీఆర్ సన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, సర్పంచ్‌లు, యంపిటీసిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదినం సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్ రెడ్డి పార్టీ పట్టణ శాఖ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఖాందేష్ ఆధ్వర్యంలో రెండో వార్డులో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పట్టణ బి ఆర్ఎస్ అధ్యక్షులు పూజ నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు సంగీత ఖాందేష్, బండారి ప్రసాద్, ఆకుల రాము, కాశీరాం, వనం శేఖర్ సీనియర్ నాయకులు ఖాందేష్ శ్రీనివాస్, పోల సుధాకర్, జనార్దన్ గౌడ్, సుంకరి రవి, నాయకులు ఖాందేష్ సత్యం, సాంబడి ఆనంద్, సాయినాథ్, శరత్, విష్ణు, నాయకురాలు గోదావరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పతేపూర్ సురిబిర్యాల్ గోవింద్‌పేట్ తదితర గ్రామాల్లో సైతం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ముప్కాల్ :మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, రెంజర్ల, వెంచిర్యాల, నల్లూర్, నాగంపేట్ గ్రామాల్లో సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి ప్రయివేటు ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. గ్రామంలో మొక్కలను సైతం నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు జోషి వెంకట్ రాజ్, కో-అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ నాయకులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాక్లూర్ :మండలంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, టీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేట్:మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, ఎంపీపీ శ్రీనివాస్, బుచ్చన్న, అబ్బన్న, తెడ్డు పోశెట్టి, సర్పంచ్ లు నీలేష్ కుమార్, బత్తూరు సాయిలు, రవీందర్ రెడ్డి, లోకం నర్సయ్య, నవీన్ రాజ్, సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్:ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్యాలయంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జాగృతి రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. తెలంగాణ జాగృతి రాష్ట నాయకులు లక్ష్మీనారాయణ భరధ్వాజ్, నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి నాయకులు శోభ, ఆజాం, సాయికృష్ణ, గంగాధర్, కుల్దీప్ ,సందీప్, సంపత్, రంజిత్, ఆకాష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి , మాజీ మేయర్ ఆకుల సుజాత , బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్పరాజు, కార్పొరేటర్లు, నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు.

కంఠేశ్వర్:తెలంగాణ ప్రజల స్వప్నాన్ని సాకారం చేసిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్ అన్నారు. స్నేహా సొసైటీ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు పండ్లను, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఆకుల సుజాత, కార్పొరేటర్లు బట్టు రాము, సాయి వర్ధన్, శివ చరణ్, అరుణ్, శ్రీనివాస్, గంగామణి, స్వర్ణ, సుజాత లతోపాటు స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య ప్రిన్సిపాల్ జ్యోతి వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి స్నేహ సొసైటీ ఫర్ రూరల్ సెక్షన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: కేక్‌కట్‌చేస్తున్న మేయర్, నుడాచైర్మన్, కార్పొరేటర్లు, తదితరులు



కమ్మర్‌పల్లిలో..

బల్కంపేట అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు
అమ్మవారికి బంగారు ఆభరణాలు సమరణ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మలయల్లో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నానని తెలిపారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



భీంగల్‌లో..



మాక్లూర్‌లో..

అర్హులందరికీ దళితబంధు

- ఇండ్లులేనివారందరికీ మూడు లక్షల ఆర్థికసాయం
- కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

అర్హులందరికీ విడతల వారీగా దళితబంధు వస్తుందని ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఇండ్లు లేని వారికి ఇంటినిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 69వ జన్మదిన వేడుకలను మండలంలోని బాణాపురం గ్రామంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉదయం ఎమ్మెల్యే జాజల సురేందర్ దళిత బందు యూనిట్లు, ఫౌల్ట్రి ఫాం, గొర్రెల షెడ్డు, ట్రాక్టర్ లు , టెంట్ హౌస్, ప్రారంభించారు. దళిత లబ్దిదారుని ట్రాక్టర్‌ను స్వయంగా నడిపించాడు. అలాగే గ్రామంలోని 10 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని రామాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మొక్కలు నాటారు.



జన్మదిన వేడకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

అనంతరం విద్యార్థులు, వృద్దులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బానాపూర్ గ్రామం తో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. గతంలో 2002లో గ్రామంలో సుమారుగా 100 ఇండ్లు అగ్నిప్రమాదంలో కాలిపోతే 2002 ఎప్పుడు 28న సీఎం కేసీఆర్ బాణపూర్ గ్రామానికి వచ్చారని ఆయన గుర్తు చేశారు. దళిత బంధు లబ్దిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. దళిత బంధు రానివారు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని ప్రతి ఒక్కరికి దళిత బంధు వస్తుందన్నారు.

మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.

'ఆపదలో ఉన్నవారందరికీ అందుబాటులో ఉంటున్నా: ప్రతిపక్ష పార్టీలకు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారే తప్ప వేరొకటి కాదు. ప్రతి గ్రామపంచాయతీలో ట్రాక్టర్ ట్రాలీ వైకుంఠధామాలు ఉన్నటువంటి ఏకైక రాష్ట్రం తెలంగాణ' అని అన్నారు. అనంతరం బాణపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, అంబెడ్కర్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత నర్సింలు, ఎంపీపీ గరీబున్నిసా నయిం, జడ్పీటీసీ శ్రీలత సంతోష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ నారాయణ, వైస్ చైర్మన్ సిద్ధి రాం రెడ్డి, ఎఎంసి ఛైర్మన్ సత్యం రావు, సాయిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యం, జడ్పీటిసి లు మనోహర్ రెడ్డి,ఉషగౌడ్, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీపీ సాయిలు,మాజీ వైస్ ఎంపీపీ సంగమేశ్వర్, వివిధ మండలాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.